క్లుప్తంగా

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న పత్యానాయక్

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శంకరకొండతాండలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌కేటీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పత్యానాయక్ ప్రారంభించారు. క్రికెట్ పోటీలు వారం రోజుల పాటు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రవీందర్‌నాయక్, శంకర్‌కొండ తాండ ఉప సర్పంచ్ ప్రశాంత్‌నాయక్, స్థానికులు హేమ, మహిపాల్, నరేశ్, తెనాలి, హనుమంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న జగన్‌గౌడ్, రమేశ్

మాడ్గుల: మండల కేంద్రంలో అందుగుల వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి బుధవారం సింగిల్ విండో డైరెక్టర్ జగన్‌గౌడ్, వార్డు సభ్యుడు రమేశ్ వినతిపత్రం అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో వాగు దాటలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని త్వరగా వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే సానుకులంగా స్పందించినట్లు వారు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన ముదిరాజ్ సంఘం సభ్యులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి రాగన్నగూడలోని ఎన్ఎస్ఆర్ నగర్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జగదీశ్వర్, ఉపాధ్యక్షుడిగా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్, సంయుక్త కార్యదర్శిగా రమేశ్, కోశాధికారిగా దానయ్య, ముఖ్య సలహాదారుడిగా నరేశ్, ఢిల్లీ పాండు, సభ్యులుగా నరేశ్, వెంకటేశ్, సాయికుమార్, యాదగిరి, ధనమోని నరేశ్, యాదగిరి, శివ, సాయికిరణ్, పుల్లగాజుల నరేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భద్రయ్య, కోటయ్య, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

బాలరాజుకు ఎంపీ టికెట్ ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న వెంకటేశ్

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గం నుంచి బీఆర్ఎస్ టికెట్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ఇవ్వాలని ఆమనగల్లు పట్టణ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు వెంకటేశ్ కోరారు. హైదరాబాద్‌లో బుధవారం మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందించినట్లు వెంకటేశ్ తెలిపారు. స్థానిక నాయకులు రమేశ్‌నాయక్, పలువురు పాల్గొన్నారు.

ఇరుముడి పూజలో పాల్గొన్న మల్‌రెడ్డి



పూజలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: దండుమైలారం గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పూజల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, జెడ్పీటీసీ మహిపాల్, పార్టీ నాయకుడు శేఖర్‌గౌడ్ తదితరులున్నారు.

కొనసాగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియ

తుక్కుగూడ: ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతోందని మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్ పేర్కొన్నారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా 8,355 దరఖాస్తులు వచ్చాయి. నేటి వరకు 5 వేలకు పైగా దరఖాస్తులను ఆన్‌లైన్ చేశామన్నారు. గడువులోపు ఆన్‌లైన్ చేయడానికి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకటేశ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలి
- సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి

కడ్తాల్: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేయాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా వంశీచంద్ రెడ్డి, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. సమావేశంలో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహం, పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. పనిచేసే వారిని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని భరోసా ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజాపాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, సంక్షేమ పథకాలు పేద ప్రజలందరికీ అందుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, ఉపాధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు బీచ్యానాయక్, ప్రభాకర్‌రెడ్డి, జగన్, కో ఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసింగ్, శ్రీకాంత్, జనార్దన్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

కడ్తాల్: పేదలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి కొనియాడారు. మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఆకలిని తీర్చడమే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ అన్నదాన శిబిరాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ పాల్గొన్నారు.

ఆలోచించు.. అద్భుతాలు సృష్టించు

- అట్టహాసంగా ప్రగతి పాఠశాలలో సైన్స్‌ఫేర్
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు
- ఆకట్టుకున్న ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు

కడ్తాల్: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని ఎంఈవో సర్దార్‌నాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్లేలా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు ఆలోచించి, అద్భుతాలు సృష్టించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 162 సాంకేతిక పరికరాలతో రూపొందించిన వివిధ కళారూపాలు స్టాల్స్‌లో ప్రదర్శించారు. చంద్రయాన్-3, స్ట్రక్చర్ అఫ్ బ్రెయిన్, రోబోకారు, గణిత పార్క్, సోలార్ ఎనర్జీ, స్మార్ట్ హెల్మెట్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విజ్ఞాన ప్రదర్శనను మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, వైస్‌ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నాయకులు యాట నర్సింహ, బీక్యానాయక్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

అబ్దుల్లాపూర్‌మెట్: అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ గ్రామంలోని సర్వే నంబర్ 10లోని ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా నిర్మించిన ఇళ్లను తహసీల్దార్ రవీందర్ ఆదేశాల మేరకు బుధవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి జేసీబీల సహాయంతో ఆర్ఐ భిక్షపతి కూల్చివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టకూడదని పలు మార్లు హెచ్చరికలు జారీ చేస్తున్నా రాత్రి సమయాల్లో నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టినా.. ప్రోత్సహించినా కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

కష్టపడితేనే భవిష్యత్తు



మెటీరీయల్ పంపిణీ చేస్తున్న నిత్యారెడ్డి

మంచాల: విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్ ఉంటుందని జెడ్పీటీసీ సభ్యురాలు మర్రి నిత్యారెడ్డి అన్నారు. బుధవారం మంచాల మండలంలోని లోయపల్లి, చెన్నారెడ్డిగూడ, బోడకొండ, రంగాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటిరీయల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సమయం వృథా చేయకుండా ప్రణాళికబద్ధంగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని కస్తూర్బాగాంధీ గిరిజన బాలికల విద్యాలయంలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. స్వపరిపాలన దినోత్సవంలో కలెక్టర్‌గా సునీత, డీఈఓగా అశ్విని, జీసీడీఓగా స్పందన, ఎంఈఓగా శిరిష, ప్రత్యేకాధికారిగా నిఖిత వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ విద్యాలయం ప్రత్యేకాధికారి పద్మజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా రాము



రామును సత్కరిస్తున్న సభ్యులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కాసోజు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమనగల్లు పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయ ఆవరణలో బుధవారం స్వర్ణకార సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాసోజు రాము, ప్రధాన కార్యదర్శిగా రవికిరణ్, కోశాధికారిగా జగదీశ్వరాచారి, ఉపాధ్యక్షుడిగా వివేకానందచారి, సహాయ కార్యదర్శులుగా కిరణ్, రామాచారి, గౌరవాధ్యక్షుడిగా బ్రహ్మం, కార్యవర్గసభ్యులుగా మధుచారి, వెంకటేశ్, సురేశ్, సాంబమూర్తి, వెంకటేశ్, యాదగిరాచారి, సుభాశ్‌చారి, వెంకటేశ్, జగన్, రంగాచారిని ఎన్నుకున్నారు.

మన్నెమ్మకు నివాళి



మన్నెమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

తలకొండపల్లి: ఖానాపూర్‌కు చెందిన గణేశ్‌గుప్తా తల్లి గార్లపాటి మన్నెమ్మ 11వ రోజు దినకర్మను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, విద్యా కమిటీ సభ్యులు, అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్, విద్యా కమిటీ చైర్మన్ అంబటి లక్ష్మయ్య, సాయిరాం, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కేంద్రం కృషి

తులేకలాన్ సర్పంచ్ యాదగిరి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రామకృష్ణ

ఇబ్రహీంపట్నం రూరల్: పేదల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తులేకలాన్ గ్రామ సర్పంచ్ యాదగిరి తెలిపారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బుధవారం తెలంగాణ గ్రామీణబ్యాంక్ ఆధ్వర్యంలో తులేకలాన్ గ్రామంలో అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఆర్థిక, అక్షరాస్యతపై అవగహన కల్పించారు. డ్రోన్ స్ప్రేయర్‌ను ప్రజలకు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

కడ్తాల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్‌మన్ పథకాన్ని చెంచులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ కోరారు. బుధవారం మండల పరిధిలోని వాస్‌దేవ్‌పూర్, కర్కల్‌పహాడ్ గ్రామాల్లో చెంచు కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్‌మన్ పథకంలోని 11 రకాల సౌకర్యాలను వివరించారు. సురక్షిత మంచినీరు, వృత్తి నైపుణ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యుత్, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా, ఎన్ఆర్ఈజీఎస్ జాబ్‌కార్డులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సక్కుబాయి, డీటీ వినోద్, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, ఏఓ శ్రీలత, ఏపీఎం రాజేశ్వరి వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఆయిల్ పాం సాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

మంచాల: ఆయిల్ పాం సాగు చేసి రైతులు అధిక లాభాలు పొందాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ సూచించారు. బుధవారం మంచాల, తిప్పాయి గూడ, ఆరుట్ల గ్రామాల్లో ఆయిల్ పాం సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అధిక లాభాలతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. జిల్లాలో 5,500 ఎకరాలు, నియోజకవర్గంలో 1,500 ఎకరాలలో ఈ పంట సాగు చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 100శాతం రాయితీ, 5 ఎకరాలకు పైబడిన వారికి 80 శాతం, 5 ఎకరాలు లోపల ఉన్న వారికి 90 శాతం సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. అవకాశమున్న ప్రతి రైతు ఆయిల్ పం పంటల సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచాల మండల వ్యవసాయాధికారి జ్యోతిశ్రీ, ఉద్యాన శాఖ అధికారి సునంద, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

మంచాల: కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు అధికారులను వేడుకున్నారు. ఆరుట్ల గ్రామంలోని లెనిన్‌నగర్ కాలనీకి చెందిన పలువురు బుధవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా కాలనీలో బెల్ట్ షాపులు బంద్ చేయించాలని ఎస్ఐ రవి నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు భాస్కర్, శంకరయ్య ,నర్సింహ, మల్లేశ్, శ్రావణ్‌కుమార్, పెంటయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

సందడిగా ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



కల్వకుంట్ల మమత

హుడాకాంప్లెక్స్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్స్‌కాలనీ సంక్షేమ సంఘం మహిళా మండలి ఆధ్వర్యంలో బుధవారం కాలనీ కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు జగిని రాంమూర్తి, ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావులు మాట్లాడుతూ.. గడిచిన మూడు దశాబ్దాలుగా కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రతి సంవత్సరం ఉగాది, గణపతి, దేవీ నవరాత్రులు, దీపావళి వేడుకలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, మహిళలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ సమాజ సేవలో పాల్గొంటున్నామని వివరించారు. కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి, దయాకర్, చంద్రయ్య, మమత, సరిత, నిత్య, అన్నపూర్ణ, సునీత, రాధిక, వాణి, రామలక్ష్మి పాల్గొన్నారు.

రంగవల్లులు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

సంస్కృతి, సంప్రదాయాలకు రంగవల్లులు చిహ్నం. రైతులు పండించిన పంటలు ఇంటికి వచ్చినప్పుడు మహిళలు సంతోషంగా ముగ్గులు వేస్తారు. పిండి వంటలు చేసి ఆనందంగా గడుపుతారు. ముగ్గులు వేయడం మహిళలకు స్ఫూర్తిదాయకం. సంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

ఘనంగా ఇరుముడి మహోత్సవం

మహేశ్వరం: మామిడిపల్లిలోని శ్రీ బాల మణికంఠ అయ్యప్పస్వామి దేవస్థానంలో ఇరుముడి మహోత్సవం బుధవారం కనుల పండువగా కొనసాగింది. 41 రోజుల పాటు నియమనిష్టలతో మండల దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్పస్వాములు ఉ.10 గంటల నుంచి ఇరుముడులను కట్టుకున్నారు. అనంతరం పద్దునెట్టాంబడి ఎక్కిస్వామి వారిని దర్శించుకున్నారు. 80మందికి పైగా స్వాముల ఇరుముడుల కార్యక్రమం కావడంతో.. ఆయా స్వాముల బంధుమిత్రులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. వైష్ణాయి గ్రూప్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త మద్ది జగదీశ్వర్‌రెడ్డి గురుస్వామి, కార్పొరేటర్ సుక్క శివకుమార్, గురుస్వాములు జగన్‌మోహన్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కోట్ల రంగనాథ్, చంటి, రాజు, బాలాజీ పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

మంచాల: మంచాల మండల పరిధిలోని చిత్తాపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. గర్భనిర్ధారణ పరీక్షలు నిర్వహించడమే గాకుండా పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజ్‌గౌడ్‌తో పాటు పశు వైద్యులు సుధారెడ్డి, నాగమణి, సురేందర్, కవిత, పశు వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి...



పత్రాలు చూపుతున్న ప్లాట్ల యాజమానులు

ఇబ్రహీంపట్నం: ధరణి పోర్టల్ వలన 17 సంవత్సరాల క్రితం ప్లాట్లు కొనుగోలు చేసిన యాజమానులకు తలనొప్పి తప్పడం లేదు. నెర్రపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 64, 84 సర్వే నంబర్లలోని 45 ఎకరాల భూమిని రైతుల వద్ద నుంచి కోటేశ్వర్‌రావు అనే రియల్ వ్యాపారీ 20 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారు. అప్పట్లో ఆ భూమిలో దివ్యసాయి నగర్ వెంచర్ పేరుతో 650 ప్లాట్లు చేసి విక్రయించారు. హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు ప్లాట్లను కొనుగోలు చేశారు. 2012 సంవత్సరంలో రియల్టర్ కోటేశ్వర్‌రావు అనారోగ్యంతో కన్నుమూసారు. ఆ భూములు మ్యూటేషన్ కాకపోవడాన్ని గమనించిన అప్పటి భూ యాజమానులు ధరణి పోర్టల్‌లో వారి పేర్లతో నమోదు చేయించుకున్నారని బాధితులు చెబుతున్నారు. బుధవారం బాధితులు విలేకరులతో మాట్లాడుతూ ప్లాట్లలో నిర్మాణాలు చేపట్టకుండా అడ్డుకున్నారని తెలిపారు. భూమిలో జామ తోటలు, గెస్ట్‌హౌస్‌లు నిర్మించుకున్నట్లు తెలిపారు. పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. ధరణి పోర్టల్‌తో నష్టపోయిన తమకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయం చేయాలని ప్లాట్ల యాజమానులు వేడుకున్నారు.

ఆర్థిక సాయం అందజేత

తలకొండపల్లి: మండల కేంద్రానికి చెందిన రంగయ్యగౌడ్ ఇటీవల మృతి చెందాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని తాలుక గౌడ సంఘం నాయకులు పరామర్శించి, రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గౌడసంఘం మండలాధ్యక్షుడు కుమార్‌గౌడ్, నాయకులు అల్లాజీగౌడ్, రవీందర్‌గౌడ్, యాదయ్యగౌడ్, శ్రీశైలంగౌడ్, పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దాస్యతండాలో..

దాస్యతండాకు చెందిన ఇస్లావత్ లక్యా (62) అనారోగ్యంతో మృతి చెందాడు. ఉప్పల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి రూ. 3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో శత్రునాయక్, గోపాల్, నరసింహ, దత్రు, తదితరులు పాల్గొన్నారు.

సర్వ్ సేవలు అభినందనీయం

సీఐ శివ ప్రసాద్



దివ్యాంగులకు దుప్పట్లు, విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న సీఐ, నిర్వాహకులు

కడ్తాల్: స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ శివ ప్రసాద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో సర్వ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్యాంగులకు వీల్‌చైర్‌లు, ఉచిత బస్‌పాస్‌లు, దుప్పట్లు, విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం సర్వ్ సంస్థ కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అనిల్‌కుమార్, సంస్థ అధ్యక్షురాలు మీనాక్షి, దివ్యాంగుల సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్, సంస్థ సిబ్బంది శ్రీనివాస్, ప్రమీళ, సారా, ధనలక్ష్మి, సురేశ్, నాయకులు దాస్, శేఖర్ పాల్గొన్నారు.